## లక్నవరంలో సండే సందడి

గోవిందరావుపేట, అక్టోబర్ 8: పర్యాటక ప్రాంతమైన లక్నవరం సరస్సు వద్ద ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యటకులు వేలాడే వంతెనలపై నడుస్తూ బోట్‌లలో షికారు చేస్తూ లక్నవరం అందాలను తిలకిస్తూ ఫిదా అయ్యారు.



సరస్సులో స్పీడ్ బోట్‌లో పర్యాటకుల షికారు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

తాడ్వాయి, అక్టోబర్ 8: బైక్‌ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు మృతిచెందిన ఘటన ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని కాటాపురం క్రాస్ వద్ద జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం యార్లగూడెంకు చెందిన సత్యం తన బైక్‌పై బంధువుల ఇంటికి బయల్దేరాడు. మండల కేంద్రంలోని అటవీశాఖ అతిథి గృహాల వద్ద కాటాపురం క్రాస్ నుంచి జాతీయ రహదారిపైకి వస్తుండగా హనుమకొండ వైపు నుంచి వస్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొట్టగా తీవ్రగాయాల పాలయ్యాడు. స్థానికులు గమనించి 108 ద్వారా పీహెచ్‌సీకి తరలించి ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ములుగు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు.

## రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జలంధర్

బచ్చన్నపేట, అక్టోబర్ 8 : తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని కొడవటూరుకు చెందిన మినలాపురం జలంధర్‌ను నియమించారు. ఈ మేరకు రజక రిజర్వేషన్ సమితి జాతీయ అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం జనగామలో నిర్వహించిన జిల్లా స్థాయి ఆయన మాట్లాడుతూ రజకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**PLOT FOR SALE**



★ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్.
NT-317956

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565



మంగపేట: రాజుపేటలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు



తాడ్వాయిలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కన్నాయిగూడెంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పార్టీ శ్రేణులు

# మిన్నంటిన 'రెవెన్యూ' సంబురం

- ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏటూరునాగారం, మంగపేటలో బైక్ ర్యాలీలు
- పటాకులు కాల్చి, స్వీట్లు పంచిన పార్టీ శ్రేణులు
- పలుచోట్ల సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు
- ములుగు అభివృద్ధికి బాటలు వేసిన సీఎం కేసీఆర్
- పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు

ఏటూరునాగారం, అక్టోబర్ 8: ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఆదివారం ములుగు జిల్లా వ్యాప్తంగా సంబురాలు జరిగాయి. మండలంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేపట్టి, ఏటూరునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి 500 బైక్‌లతో బయల్దేరి ర్యాలీగా రొయ్యూరు, శంకరాజుపల్లి, ముల్లకట్ట, రాంపూర్, చిన్నబోయినపల్లి, శివ్వాపూర్, పప్కాపురం, రాంనగర్, రామన్నగూడెం మీదుగా మండల కేంద్రానికి చేరుకున్నారు. డీజే సౌండ్స్ మధ్య తెలంగాణ పాటలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేసి పటాకులు కాల్చారు. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న బీఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి, జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావుతోపాటు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు.

### నాగజ్యోతిని గెలిపించాలి

ఆరు మండలాలకు సెంటర్ పాయింట్‌గా ఉన్న ఏటూరునాగారాన్ని పాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు తెలిపారు. వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండల్లాలోని మారుమూల గ్రామాల నుంచి ములుగు రెవెన్యూ డివిజన్ కార్యాలయానికి వెళ్లడానికి రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లడంతో సీఎం కేసీఆర్ వెంటనే స్పందించి రెవెన్యూ డివిజన్ ప్రకటించారని పేర్కొన్నారు. దీంతో రెవెన్యూ కష్టాలన్నీ తొలగిపోయాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ములుగు జిల్లా, మల్లంపల్లి మండలం, మెడికల్ కళాశాల, మంగపేటలో బస్టాండ్ మంజూరు చేసినట్లు వివరించారు. అందుకే బీఆర్ఎస్ పార్టీ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుక పంపాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, ఎంపీటీసీ కోట నర్సింహులు, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కోనేరు నగేశ్, కాకులమర్రి ప్రదీప్‌రావు, ఖాజాపాషా, వలిబాబా, తాడూరి రఘు, కూనూరు మహేశ్, గండపెల్లి నర్సయ్య, దన్నపునేని కిరణ్, కర్ర రవీందర్, కాళ్ల రామకృష్ణ, కందకట్ల శ్రీనువాస్, మెరుగు వెంకటేశ్వర్లు, ఈసం స్వరూప పాల్గొన్నారు.



పార్టీ శ్రేణులతో డ్యాన్స్ చేస్తున్న లక్ష్మీనర్సింహారావు

### రాజుపేటలో..

మంగపేట: రాష్ట్ర ప్రభుత్వం ఏటూరునాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ శ్రేణులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రాజుపేట నుంచి కమలాపురం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన రహదారి వెంట జై తెలంగాణ నినాదాలతో హోరెత్తాయి. రాజుపేట సెంటర్‌లో పటాకులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కమలాపురం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్, జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి చిత్రపటాలకు మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ బృందం పాలాభిషేకం చేశారు. రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, రైతుబంధు సమితి జిల్లా సభ్యురాలు ఉప్పుటూరి లలితమ్మ, పీఏసీఎస్ డైరెక్టర్లు నర్రా శ్రీధర్, సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, సింగరబోయిన నర్సయ్య, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, పబ్బోజు సత్యనారాయణ చారి యడ్లపెల్లి నర్సింహారావు, చిట్టిమల్ల సమ్మయ్య, తుక్కాని శ్రీను, హరీశ్, కర్రి శ్యాంబాబు, చిలకమర్రి రాజేందర్, చల్లగురుగుల తిరుపతి, పోదెం కృష్ణప్రసాద్, కొమరం రామ్మూర్తి, గాదె శ్రీనివాసచారి, కుంట ఏడుకొండలు, మలికంటి శంకర్, వీరస్వామి, నూనె లింగయ్య, రాజమల్ల సుకుమార్, మూగల రమేశ్, నిమ్మగడ్డ ప్రవీణ్, సుంకోజు ప్రశాంత్, యగ్గడి అర్జున్, రమణ, ఈశ్వర్ పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు

తాడ్వాయి/కన్నాయిగూడెం: ఏటూరునాగా రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించడంపై కృతజ్ఞతగా బీఆర్ఎస్ శ్రేణులు ఆదివారం తాడ్వాయి, కన్నాయిగూడెం మండల కేంద్రాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకాలు చేశారు. తాడ్వాయిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి, స్వీట్లు పంచారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మేడారం జాతర ట్రస్ట్ బోర్డు చైర్మన్ శివయ్య, తాడ్వాయి ఉప సర్పంచ్ ఇంద్రారెడ్డి, నాయకులు నర్సయ్య, గోపాల్‌రెడ్డి, రజినీకర్‌రెడ్డి, చంద్రయ్య, మురళి, యాదిరెడ్డి, బంగారి సాంబయ్య, కృష్ణప్రసాద్, రాంచందర్, లక్ష్మయ్య, రాజేందర్, సలేందర్, నవీన్, శేషగిరి, జయలక్ష్మి, రాజమ్మ, మనోజ్‌రెడ్డి, నాగరాజు, అనిల్‌కుమార్, సాంబయ్య, సారంగపాణి, మహేశ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూజారి సత్యనారాయణ, చిన్నికృష్ణ, పూజారి కిశోర్, మఠం వెంకటేశ్, పటేల్ రాజబాబు, యూత్ అధ్యక్షుడు అశోక్, గ్రామ అధ్యక్షుడు రాంబాబు, సుధాకర్, వెంకటయ్య, సర్పంచ్ సాగర్, లక్ష్మనారాయణ, బక్కయ్య పాల్గొన్నారు.

# మేడారంలో భక్తుల సందడి



సమ్మక్క దేవతకు మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

తాడ్వాయి, అక్టోబర్ 8: మేడారం వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం సెలవు కావడంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచే కాకుండా పక్క రాష్ట్రాల్లోని పలు జిల్లాల నుంచి ప్రైవేట్ వాహనాల్లో వచ్చారు. మొదట జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం కల్యాణకట్టలో తలనీలాలను సమర్పించి తల్లుల గద్దెల వద్దకు చేరుకున్నారు. సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపై పసుపు, కుంకుమ, సారె, పూలు, పండ్లు సమర్పించి గిరిజన సంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తల్లులకు యాటపోతులు, కోళ్లను సమర్పించి గద్దెల పరిసరాలతోపాటు చిలకలుగుట్ట, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో వంటలు చేసుకుని బంధు, కుటుంబ సమేతంగా విందుభోజనాలు చేస్తూ రోజంతా ఉల్లాసంగా గడుపుతున్నారు.

### రెవెన్యూ డివిజన్ అభ్యంతరాలకు

## 15 రోజుల గడువు

ములుగు టౌన్, అక్టోబర్ 8: ఏటూరునాగారాన్ని నూతన రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం శనివారం గెజిట్ విడుదల చేసిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 363/23 అనుసరించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో లిఖిత పూర్వకంగా 15 రోజుల్లో (వచ్చే నెల 7వ తేదీ వరకు) కలెక్టర్ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. ఈ గెజిట్ నోటిఫికేషన్‌ను అన్ని జిల్లా కార్యాలయాలు, మండల కార్యాలయాలల్లో ప్రచురించాల్సిందిగా ఆయా కార్యాలయాల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.